సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శనివారం | 03 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

నిష్పక్షపాత ఎన్నికలు జరిగేందుకు

# అన్ని ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా**



చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:
ఓటరు జాబితా పబ్లికేషన్ తర్వాత చేర్పులు తీసివేతల విషయాలను అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎన్నికల నిర్వహణ నిమిత్తం అర్‌ఓల నుంచి ఇతర ప్రధాన సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికలకు సంబంధించి చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ ఉద్యోగులు, భద్రత సిబ్బంది సంసిద్ధం చేయాలని ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సంబంధించిన శిక్షణ ఇవ్వాలనన్నారు.

మిగతా 2

శ్రీవారి సేవకు ముస్లిం భక్తుల ఆసక్తి

## ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక



**తిరుమల, మేజర్‌న్యూస్:**
శుక్రవారం ఉదయం తిరుమలలోని స్థానిక అన్నమయ్య భవన్‌లో డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అడిగిన సందేహాలకు సమాధానం ఇచ్చిన ఈఓ ధర్మారెడ్డి భక్తులు సూచించిన సలహాలు తీసూకున్నారు. శ్రీవారి సేవలో పాల్గొనాలని ముస్లిం భక్తులు కోరడం సంతోషంగా ఉందని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ముస్లిం భక్తులు శ్రీవారి సేవకు వచ్చేలా సాధ్యాసాధ్యాలు పరిశీలించి అన్యమతస్థులైన వారు శ్రీవారి సేవకు రావాలనుకున్న వారి కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తామని సూచించారు. ఇప్పటికే నిర్మాణం అయిన క్యూలైన్ లు భక్తుల రద్దీ

మిగతా 2లో

## ఇదంతా పొలిటికల్ డ్రామా...!

వివరాలు 2లో



# పెద్దిరెడ్డి స్పీడ్ కు బ్రేకులు

**బాబు వ్యూహాత్మకంగా అడుగులు ...పుంగనూరులో మంత్రి ఓటమికి టీడీపీ స్కెచ్**





వచ్చే ఎన్నికల్లో మంత్రి పెద్దిరెడ్డి స్పీడ్ కు బ్రేక్ లు పడనున్నాయా..? ఆయనకు ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఆయన వర్గం మొత్తం ఇప్పటికే అసంతృప్తి సెగల్లో ఉందా...అనే ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది..అయితే పెద్దిరెడ్డి ని ఓడించడం మాత్రం అంత సులువు కాదని...బాబు కు ఈసారి కుప్పం ఓటర్లు చెక్ పెడతారు అనే టాక్ కూడా వినిపిస్తోంది...ఈ నేపథ్యం లో చంద్రబాబు ఇంట గెలిచి.. రచ్చ గెలవాలనుకుంటున్నారు. తన సొంత జిల్లా చిత్తూరు పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టనున్నారు. ముఖ్యంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవాకు బ్రేక్ వేయాలని భావిస్తున్నారు.ప్రత్యేక వ్యూహాలు రూపొందిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి బ్రేక్ వేస్తే.. చిత్తూరు జిల్లా తన కంట్రోల్లోకి వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. ముఖ్యంగా పుంగనూరు, తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గం.. రాజంపేట పార్లమెంట్ స్థానంపై గురి పెట్టారు. అక్కడ బలమైన అభ్యర్థులను బరిలోదించేందుకు పావులు కదుపుతున్నారు.ముఖ్యంగా పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి ని ఎలాగైనా ఓడించాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. అక్కడ మాజీ ఎమ్మెల్యే ఏవి ప్రవీణ్ రెడ్డిని పోటీకి ఒప్పిస్తున్నారు. గతంలో టిడిపిలో పనిచేసిన ప్రవీణ్ రెడ్డి వైసీపీలో చేరారు. అక్కడ కూడా ప్రాధాన్యత లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. ప్రస్తుతం ఆయన ఏ పార్టీలో లేరు. కానీ తంబళ్లపల్లెలో ఏవి ప్రవీణ్ రెడ్డి కుటుంబానికి మంచి పట్టు ఉంది. ప్రవీణ్ తండ్రి ఉమామహేశ్వర్ రెడ్డి గతంలో ఎమ్మెల్సీగా పనిచేశారు. ఆయన హత్యకు గురి కావడంతో భార్య లక్ష్మీదేవమ్మ రాజకీయాల్లోకి వచ్చారు.1985, 1994లో టిడిపి తరఫున లక్ష్మీ దేవమ్మ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో ఏవి ప్రవీణ్ రెడ్డి టిడిపి తరఫున విజయం సాధించారు. వైసీపీ ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. కానీ అక్కడ సరైన గుర్తింపు లభించలేదు. వైసిపి ఆధిపత్య పోరుకు బలయ్యారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విభేదించి పార్టీకి దూరమయ్యారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు

**తిరుపతి,మేజర్ న్యూస్ బ్యూరో**

మిగతా 2లో

# జల్లికట్టు జోరు-యువకులు బేజారు



## నంబాలపల్లిలో వైభవంగా జల్లికట్టు పశువులకు పూజలు

వెదురుకుప్పం, **మేజర్ న్యూస్**

వెదురుకుప్పం మండలం జక్కిదన పంచాయతీ నంబాలపల్లి గ్రామంలో శుక్రవారం జల్లికట్టు అత్యంత వైభవంగా జరిగింది. మొదటగా పశువులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. గ్రామ దేవతకు పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. జల్లికట్టును వీక్షించడానికి చుట్టుపక్కల మండలాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పశువుల కొమ్ములను అందంగా చెక్కి రంగులు వేశారు. కొమ్ములకు వివిధ ఆకృతులతో కూడిన చెక్క బొమ్మలను కట్టారు. అల్లను ఏర్పాటు చేసి జనం పైకి కోడె గిత్తలను వదిలారు. జన సమూహాన్ని చూసిన కోడెగిత్తల పౌరుషం వెల్లుబుకింది. రంకెలు వేసి యువకుల పైకి పరుగులు తీసాయి. వాటిని నిలువరించే ప్రయత్నంలో పలువురు యువకులు విఫలం చెందారు. మరికొన్ని కోడె గిత్తలు యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి.

మిగతా 2లో

## చేనేత వస్త్ర కళలను ఆదరించండి

## మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

భారతీయ సంస్కృతికి, సాంప్రదాయానికి దర్పణం పట్టే చేనేత హస్తకళా వస్త్రాలను ఆదరించి మరింత ప్రోత్సహించాలని మేయర్ డాక్టర్ శిరీష పిలుపునిచ్చారు. భావన రుషి చేనేత హస్తకళా కార్మిక సేవా సమితి సొసైటీ ఆధ్వర్యంలో త్యాగరాజు మండపంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళా ప్రదర్శనను మేయర్ డాక్టర్ శిరీష శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.

మిగతా 2లో



మొదటి పేజీతరువాయి....

## ఇదంతా పొలిటికల్ డ్రామా...!

తిరుపతి సిటీ మేజర్ న్యూస్ : సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఐఏఎస్ ఐపీఎస్ ల బదిలీల అంతా పొలిటికల్ డ్రామా లోని భాగమేనని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ కొట్టిపారేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కొత్త కలెక్టర్ కమిషనర్లపై నిప్పులు చెరిగారు. తిరుపతి జిల్లాకు కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ లక్ష్మీ శ తిరుపతి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అతిథి సింగ్ లు తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డిని కలవడం ఏమిటని ప్రశ్నించారు. ఐఏఎస్ హోదాలో ఉన్న వీరిద్దరూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని కలవడం వెనుక దాగి ఉన్న రహస్యాన్ని తెలియజేయాలని డిమాండ్ చేశారు. వీరిద్దరూ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డిని కలవడం వెనుక వచ్చే ఎన్నికల్లో భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు తిరుపతి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని భూమన అభినయ రెడ్డిని గెలిపించే అందుకేనా...! లేకుంటే పరోక్షంగా సహాయ సహకారాలు అందించేందుకేనా అనే విషయం అర్థం కావడం లేదని విమర్శించారు. అసలు పాలనలో ఎటువంటి మచ్చలేని అందరి మన్ననలు పొందిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిని అలాంటి ఐఏఎస్ ఐపీఎస్ లను సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎందుకు రాష్ట్రంలో బదిలీ చేస్తున్నారో తెలియరావడంలేదని ఆరోపించారు. జిల్లా మెజిస్ట్రేట్ స్థాయిలో ఉన్న కలెక్టర్ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి కలవడం దారుణం అన్నారు. అసలు వీరిద్దరూ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని కలవడం వెనుక దాగున్న రహస్యాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో 38వేల దొంగ ఓట్ల సృష్టికర్త మాజీ తిరుపతి మున్సిపల్ కమిషనర్ గిరీష సస్పెండ్ అయిన విషయాన్ని ఓసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. వీరిద్దరిపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్నామని కమిషనర్ ఏ విధంగా చర్యలు తీసుకుంటారు చూద్దామని తెలియజేశారు. టిడిపి నాయకులు ఊక విజయ్ కుమార్ మాట్లాడుతూ వీరిద్దరి కలయిక పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఈ కలయికను బట్టి రానున్న ఎన్నికలు సజావుగా ఎటువంటి పక్షపాతం లేకుండా జరుగుతాయా అనే నమ్మకం కూడా లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిద్దరిపై సమాధానం చెప్పే వరకు ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత రాజారెడ్డి గుట్ట నాగరాజు పాల్గొన్నారు.

## రాజేష్ కు దళిత నేతలు ఘన సత్కారం



తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ ...సత్యవేడు వైఎస్ఆర్సిపి సమన్వయకర్తగా నియమితులైన నూకతోట రాజేష్ ను శుక్రవారం ఆయన నివాసంలో వైఎస్ఆర్సిపి దళిత నేతలు కలసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతకు కృషి చేస్తున్నారన్నారు. అంతేకాక వారి రాజకీయ అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తున్నారు అని, సత్యవేడు నియోజకవర్గానికి రాజేష్ ను సమన్వయకర్తగా నియమించడం ఇందుకు నిదర్శనం అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దళిత బడుగు బలహీన వర్గాల నేతలు అండగా నిలిచి ఆదరిస్తామని స్పష్టం చేశారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్, డివిఎంసి సభ్యులు మునీంద్ర నాయక్, వైసీపీ బీసీ సెల్ సెక్రెటరీ నాగేంద్ర రాజేష్ ను సత్కరించిన వారిలో ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ నియోజకవర్గ ప్రెసిడెంట్గా బి.వేణు ఎన్నిక

బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్న్యూస్: సత్యవేడు నియోజకవర్గ పరిధిలో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి, జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు శ్రీధర్, కోశాధికారి తులసీరాం గారు.పాల్గొన్నారు.

అన్ని విభాగాల సమన్వయంతో

# రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

**ఫిబ్రవరి 15, 16, 17వ తేదీల్లో ఎస్ఎస్డి టోకెన్లు రద్దు ఈవో ఎవి.ధర్మారెడ్డి**

తిరుమల, మేజర్న్యూస్:సూర్య జయంతి సందర్భంగా ఫిబ్రవరి 16వ తేదీ రథసప్తమి పర్వదినానికి విచ్చేసే వేలది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేయాలని ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ అధికారులు, పోలీస్ అధికారులతో శుక్రవారం ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, రథసప్తమికి సంబంధించిన ఏర్పాట్లపై అన్నప్రసాదం, ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్ విభాగం, ఆలయం, ఉద్యానవనశాఖ, శ్రీవారి సేవ, భద్రతా విభాగం, ఎస్వీబీసీ, ధర్మప్రచారపరిషత్ తదితర విభాగాధిపతులకు పలు సూచనలు చేశారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు తిరుమలలో ఏడు వాహనాలపై స్వామివారి ఊరేగింపును తిలకించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వివిధ విభాగాధిపతులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రథసప్తమి సందర్భంగా తిరుమలకు విచ్చేసే భక్తులు చలికి, ఎండకు ఇబ్బంది పడకుండా మాడ వీధుల్లో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం 3.5 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు తిలకించేందుకు వీలుగా ఎస్వీబీసీలో వాహనసేవలను ప్రత్యక్ష ప్రసారం చేస్తామని తెలిపారు. వాహనసేవల ఎదుట ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. టీటీడీ నిఘా, భద్రతా విభాగం అధికారులు పోలీసులతో సమన్వయం చేసుకుని మెరుగైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అన్నప్రసాదం అధికారులు ఉదయం నుండి రాత్రి వరకు గ్యాలరీలలో వాహనాలను తిలకించడానికి వేచి ఉండే భక్తులకు తాగునీరు, మజ్జిగ, సాంబారు అన్నం, పెరుగు అన్నం, పులిహోర, పొంగలి వంటి అన్న ప్రసాదాలను నిరంతరాయంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి శ్రీవారి సేవకుల సహకారంతో ఎప్పటికప్పుడు తాగునీరు అందించాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సేవలందించడానికి వీలుగా వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్సు వాహనాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. మాడవీధులలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. రథసప్తమి సందర్భంగా వివిధ రకాల ఫలపుష్పాలతో, పచ్చని తోరణాలతో, అందమైన అరటి చెట్లతో పందిళ్లను ఏర్పాటు చేసి తిరుమాడ వీధులను అందంగా అలంకరించాలని ఉద్యానవన విభాగం అధికారులను ఈవో ఆదేశించారు.రథసప్తమిని పురస్కరించుకొని ఆర్జిత సేవలను రద్దు చేసినట్టు తెలిపారు. ఆ రోజున ఎటువంటి ప్రత్యేక దర్శనాలు (విఐపి బ్రేక్, వయోవృద్ధులు, వికలాంగులు మరియు చంటిపిల్లల తల్లి దండ్రులకు) ఉండవని చెప్పారు. అదే విధంగా ఫిబ్రవరి 14వ తేదీ తెల్లవారు జామున 12 గంటల నుండి 16వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు టిబి, ఎంబిసి - 34 కౌంటర్లను మూసివేసి, సిఆర్వో, శ్రీ పద్మావతి విశ్రాంతి భవనాల సమూదాయంలో మాత్రమే గదులు కేటాయించాలన్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని టీటీడీ భద్రతా విభాగం మరియు పోలీసు అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సీఈవో శ్రీషణ్ముఖకుమార్,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**వాహనసేవల వివరాలు :** తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు(సూర్యోదయం ఉదయం 6.40 గంటలకు) - సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు - చిన్నశేష వాహనం, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు - గరుడ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు - హనుమంత వాహనం, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు - చక్రస్నానం, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు - కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు - సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు - చంద్రప్రభ వాహనం.

**తహసీల్దార్ను సన్మానించిన రెవెన్యూ ఉద్యోగులు.**

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల తహసీల్దార్ అమర్ నాథ్ ను రెవెన్యూ ఉద్యోగులు శుక్రవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఎన్నికల బదిలీలో భాగంగా తహసీల్దార్ ను వైయస్సార్ కడప జిల్లాకు బదిలీ చేశారు. దీంతో రొంపిచెర్ల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తహసీల్దార్ కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో సిబ్బంది బాగా పనిచేశారని తహసీల్దార్ కొనియాడారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లు లోకేష్, వెంకటరమణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, వీఆర్వోలు రెడ్డి ప్రసాద్, ముబారక్, పల్లవి, ఎల్లప్ప, సురేంద్ర, శ్రీనివాసులు, వెంకటరమణ, పలువురు నాయకులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం

**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల శ్రేయస్సే పర మావధి ఆపస్ అని రాష్ట్ర అధ్యక్షులు శవన్న గారి బాలాజి స్పష్టం చేశారు.విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు వెన్నుదన్నుగా ఉంటూ జాతీయ భావజాలంతో ముందుకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఉదయం తిరుపతిలో ఆపస్ కార్యాలయం బైరాగి పట్టెడ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి గట్ల సాంబిరెడ్డి అధ్యక్షత తన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శవన్న గారి బాలాజీ ము ఖ్యఅతిథిగా హాజరై పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజి మాట్లా డుతూ ఆపస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తూ ఇటీవలే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘం గా ఎదిగినదని ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరా టం చేస్తూ నిబద్ధతతో ముందుకెళ్తూ ఉన్నదని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజులు , మాండవ్య, జయ శంకర్, విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి సేవకు ముస్లిం భక్తుల ఆసక్తి

## ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక

ఇప్పటి వరకు సిలిండర్ల ద్వారా తిరుమలలో గ్యాస్ పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయడానికి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. రేపటి నుండి మూడు రోజులపాటు తిరుమలలో ధార్మిక సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక జనవరి మాసంలో శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21.09 లక్షలని వెల్లడించారు. కానుకల రూపంలో హుండీలో భక్తులు సమర్పించిన నగదు రూ.116.46 కోట్లని తెలిపారు. విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 1.03 కోట్లన్నారు. 46.46 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని 7.05 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారన్నారు.

## నిష్పక్షపాత ఎన్నికలు జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

సమయంలో సరిపోకపోవడంతో మరో క్యూలైన్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ. 15 కోట్లతో శిలాతోరణం వరకు క్యూలైన్ల ఆధునీకీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు.ఎన్నికల సంఘం విడుదల చేసిన నూతన విధివిధానాల ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు. ఫారం 6 ప్రకారం ఓటర్ల జాబితాలో చేర్పులు ఉంటే 0.1 శాతం వరకు ఆర్.ఓ. పరిధిలో ఉంటుందని ఆపై ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయాలని అన్నారు. అదేవిధంగా తీసివేతలకు సంబంధించి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేసిన ఏర్పాట్లు గురించి జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారులు అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజశేఖర్, చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య, గంగాధర్ నెల్లూరు ఎన్నికల అధికారిణి భవాని పాల్గొన్నారు.

## జల్లికట్టు జోరు-యువకులు బేజారు

కోడెగిత్తలను నిలువరించిన యువకులు ఆనందంతో పట్టీలు ఎత్తుకొని కేరింతలతో ఊరేగారు. జల్లికట్టును వీక్షించడానికి జనం అధిక సంఖ్యలో తరలిరావడంతో సంబాలపల్లి జనసంద్రంగా తయారైంది. జల్లికట్టు ప్రారంభానికి ముందు గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి పశువులకు పూజలు చేసి తన అనుచరులతో పండుగను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల గృహ సారథుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో అధ్యక్షులు, వెదురుకుప్పం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పేట ధనుంజయ రెడ్డి తదితరులు గో పూజలో పాల్గొన్నారు.

## చేనేత వస్త్రా హస్తకళలను ఆదరించండి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో భారతీయ సంపదైన చేనేత, హస్తకళా రూపాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో భావన రుషి చేనేత హస్త కళా కార్మిక సేవా సమితి సొసైటీ వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవడంతో పాటు కళాకారులను మరింత ప్రోత్సహిస్తూ ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ చేనేత హస్తకళ వస్త్ర ప్రదర్శనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు సింహాద్రి, సురేష్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలను ప్రజలకు అందించడంతో పాటు తద్వారా కళాకారులకు ఉపాధి కల్పించడం జరుగుతోందన్నారు. త్యాగరాజ మండపంలో ఏర్పాటు చేసిన హస్తకళ చేనేత ప్రదర్శన నేటి నుంచి ఈ నెల 25 వరకు ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు.ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోనే కాక రాష్ట్రేతర ప్రాంతాల నుంచి చేనేత కార్మికులు ఉత్తమ వస్త్రాలను ఏర్పాటుచేసి సరసమైన ధరలకే అందిస్తు న్నారన్నారు. సుమారు 50 స్టాల్స్ ఏర్పాటు చేశామని ఇందులో పోచంపల్లి, ఉప్పాడ, చీరాల, మంగళగిరి, కాటన్ వస్త్రాలతో పాటు జైపూర్ బెడ్ షీట్స్, ఖది షర్ట్స్, అన్ని రకాల కాటన్ వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెద్దిరెడ్డి స్పీడ్ కు బ్రేక్లు

. ఇప్పుడు ప్రవీణ్ రెడ్డిని టిడిపిలోకి రప్పించి టికెట్ ఇవ్వాలని హైకమాండ్ భావిస్తోంది. కీలక నేతలు ఆయనతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.ప్రస్తుతం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జిగా శంకర్ యాదవ్ ఉన్నారు. ఆయన ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. సొంత పార్టీలోనే ఆయనపై వ్యతిరేకత ఉంది. దీంతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోవాలంటే సరైన అభ్యర్థిని బరిలో దింపాలని టిడిపి భావిస్తోంది. ప్రవీణ్ రెడ్డిని పిలిచి టిక్కెట్ ఇవ్వడంతో పాటు అన్ని విధాల ప్రోత్సాహం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రవీణ్ తో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి చర్చలు జరుపుతున్నారని.. లోకేష్ తో మాట్లాడించారని.. త్వరలో ఆయన టిడిపిలో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి కౌంట్ డౌన్ మొదలైనట్లేనని టాక్ నడుస్తోంది.

## డీఎస్పీ మురళీధర్‌కు ఘన వీడ్కోలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీ మురళీధర్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం టాస్క్ ఫోర్సు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ విచ్చేసి డీఎస్పీ మురళీధర్ ను ఘనంగా సన్మానించి శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 30ఏళ్లు పోలీసు విభాగానికి డీఎస్పీ మురళీధర్ సేవలు అందించారని తెలిపారు. ఆయన టాస్క్ ఫోర్సుకు వచ్చాక పలు సంస్కరణలు తీసుకుని వచ్చారని, అన్ని పరిస్థితులను ఎదుర్కొనే సత్తా ఉన్న అధికారి అని కొనియాడారు. అధికారులు నుంచి సిబ్బంది వరకు అందరితో సుహృద్భావంతో మెలిగారని తెలిపారు. డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్సులో పని చేయడం దేవుని వృక్షాలకు సంరక్షకులుగా ఉండటమన్నారు. తనను పొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చేశారని, తన సర్వీసులో నక్సలిజం, కమ్యూనిజం, ఫ్యాక్షన్ ప్రాంతాల్లో సమర్థవంతంగా పని చేసినట్లు చెప్పారు. సిబ్బంది దైవభావంతో పని చేయాలని సూచించారు. డీఎ స్పీ చెంచుబాబు, ఆర్ఐలు సురేష్ కుమార్ రెడ్డి, కృపా నంద, చిరంజీవులు సీఐలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఏసీఎఫ్ శ్రీనివాసరావు, అడ్మిన్ ఆఫీసర్ రవిశంకర్, తిరుపతి, రైల్వే కోడూరు, కడప ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

### టీటీడీలోని పలు ట్రస్టులకు 21 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:**ఢిల్లీకి చెందిన రమా సివిల్ ఇండియా కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీబీసీ ట్రస్టుకు 11 లక్షలు, భువనేశ్వర్ కు చెందిన శివం కాండెన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు ఆ సంస్థల ప్రతినిధి తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర విరాళం డిడిలను తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం నాడు టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డికి అందజేశారు.

### శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:**తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ఏపీ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకమునుపు ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్‌కు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట మహాభారతం ఆలయంలోని శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల వారి సన్నిధిలో శుక్రవారం పూజ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు దేవతామూర్తులకు అభిషేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త బండి ఉమాపతి రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పరిశుభ్రతకే మొదటి ప్రాధాన్యం : కమిషనర్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**పవిత్ర పుణ్యక్షేత్రలతో ఆధ్యాత్మిక నగరంగా విరాజుల్లుతున్న తిరుపతికి ప్రతిరోజు లక్షల్లో సుదూర ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనార్థం భక్తులు వస్తుంటారు. భక్తులు రాకతో తిరుపతి, పరిసర ప్రాంతాల్లో హెూటల్లు అనేక ప్రాంతాలలో చెత్త ఎక్కువగా ంవడం జరుగుతుంది. అయితే కార్పొరేషన్ పారిశుద్ధి కార్మికులు నగరాన్ని ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్నారు... మరింత మెరుగ్గా పారిశుద్ధ కార్మికులు చెత్తను తొలగించేందుకు కృషి చేయాలని, మొదట ప్రాధాన్యతగా పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దాలని నగంపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పారిశుద్ధ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నగర పరిధిలోని న్యూ బాలాజీ కాలనీ డ్రైవర్లు మాస్టర్ పాయింట్లు వద్ద హాజరు పట్టికను, ఎన్టిఆర్ సర్కిల్, మహతి, రామకృష్ణ థీయేటర్ సర్కిల్, వివేకనంద సర్కిల్ అలిపిరి, స్విమ్స్ సర్కిల్, గిరిపురం, శాంతినగర్ ఏరియాల్లో కమిషనర్ అదితి సింగ్ పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజల తో పాటు నిత్యం లక్షల్లో వస్తున్న యాత్రికులు కూడా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చే విధ ంగా చూడాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా కట్టడి చేయాలని, ముఖ్యంగా పారిశుధ్య సిబ్బంది సకాలంలో నిర్ణయించిన సమయానికే ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించాలన్నారు. న్యూ బాలాజీ కాలని డ్రైవర్ల మాస్టర్ పాయింట్ ని పరిశీలిస్తూ డ్రైవర్లందరూ సరైన సవయానికి వచ్చి పారిశుధ్య సిబ్బందికి సహకరించాలన్నారు. అలిపిరి ఫుట్ పాత్ వద్ద వున్న చిరు వ్యాపారులు ప్రజలకు ఇబ్బ ందులు కల్గించేలా వుండరాదని, నిషేదించిన కవర్లను అమ్మితే చర్యలు తప్పవన్నారు. స్విమ్స్ సర్కిల్ వద్ద నున్న ఒక హెూటల్లోకి వెళ్లి పరిశీలిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, ఆహార పదర్థాలు శుభ్రంగా వుండేలా చూసుకోవాలని, మిగిలి పోయిన ఆహార పదర్థాలను తూకవాకం ప్లాంట్ కి తరలించేందుకు చక్కగా పారిశుధ్యసిబ్బందికి అందించాలన్నారు. గిరిపురం, శాంతినగర్లో పర్యటిస్తూ కాలువలు నిత్యం క్లీన్ చేయాలని, ఎక్కడ కూడా రోడ్ల ప్రక్కన చెత్త నిల్వలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరణ వాహనాల మైక్ సెట్ల ద్వారా నిత్యం ప్రజలకి అవగాహన కల్గించేలా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తడి పొడి చెత్తలను వేరు వేరుగా అందించాలనే విషయాన్ని సిబ్బందికి సూచించారు. ఇంటింట చెత్త సేకరణ తరువాత గార్బేజ్ సెంటర్ల వద్ద తడి పొడి చెత్తను ఏవిధంగా వేరు చేస్తున్నారు అని న్యూ భాలాజీ కాలనీ వద్ద నున్న గార్బేజ్ పాయింట్ ను పరిశీలిస్తూ పూర్తి స్థాయిలో తడి పొడి చెత్తలను వేరు చేసి తూకివాకం ప్లాంట్‌కి తరలించాలని కమిషనర్ సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు.

## శ్రీవారి సేవకు ముస్లిం భక్తుల ఆసక్తి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక



**తిరుమల, మేజర్‌న్యూస్:**శుక్రవారం ఉదయం తిరుమలలోని స్థానిక అన్నమయ్య భవన్‌లో డయల్ యువర్ ఈవో కార్యక్రమని నిర్వహించారు. భక్తులు అడిగిన సందేహాలకు సమాధానం ఇచ్చిన ఈఓ ధర్మారెడ్డి భక్తులు సూచించిన సలహాలు తీసూన్నారు. శ్రీవారి సేవలో పాల్గొనాలని ముస్లీం భక్తులు కోరడం సంతోషంగా ఉందని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. ముస్లీం భక్తులు శ్రీవారి సేవకు వచ్చేలా సాధ్యాసాధ్యాలు పరిశీలించి అన్యమతస్థులైన వారు శ్రీవారి సేవకు రావాలనుకున్న వారి కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తామని సూచించారు. ఇప్పటికే నిర్మాణం అయిన క్యూలైన్ లు భక్తుల రద్దీ సమయంలో సరిపోకపోవడంతో మరో క్యూ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రూ. 15 కోట్లతో శిలాతోరణం వరకు క్యూలైన్ల ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటి వరకు సిలిండర్ల ద్వారా తిరుమలలో గ్యాస్ పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేయడానికి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. రేపటి నుండి మూడు రోజులపాటు తిరుమలలో ధార్మిక సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక జనవరి మాసంలో శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21.09 లక్షలని వెల్లడించారు. కానుకల రూపంలో హుండీలో భక్తులు సమర్పించిన నగదు రూ.116.46 కోట్లని తెలిపారు. విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 1.03 కోట్లన్నారు. 46.46 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని 7.05 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారన్నారు.

# ఖాతాదారుల కోసం బ్యాంక్ మరింత అభివృద్ధి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్** ఖాతాదారుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని బ్యాంకు ను మరింత అభివృద్ధి చేపట్టి, నగర ప్రజల అవసరాలు తీర్చిన బ్యాంకు గా తిరుపతి కోపరేటివ్ బ్యాంకు పేరు గడిచిందని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాతాదారులకు మరింత ప్రయోజనాలు చేకూర్చేందుకు అనేక మార్పులు చేపట్టి బ్యాంకును అన్ని అభివృద్ధి చేశామని చెప్పారు. సామాన్య మధ్యతరగతి ప్రజల అవసరాలు తీర్చిన బ్యాంకుగా పేరు గడిచింది అన్నారు. రానున్న కాలంలో బ్యాంక్ ఉద్యోగులకు పీఆర్‌సీ ప్రకటించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తిరుపతి టౌన్ బ్యాంకు ను ఏ విధంగా అయితే అభివృద్ధి చెందిదో.. రానున్న రోజుల్లో అదే విధంగా తిరుపతినీ మహానగరంగా అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తానని, అందుకు మీ అందరి సహాయ సహకారం ఆశీస్సులు కావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ఆదరిస్తారని విజ్ఞప్తి చేశారు. అనంతరం టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ వాసు యాదవ్, డైరెక్టర్లు కలసి ఘనంగా సత్కరించారు.

### ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఆర్కే రోజా



తిరుమల శ్రీవారిని ఏపీ పర్యాటక శాఖామంత్రి ఆం రోజా దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందచేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల రోజా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక రకాల సంక్షేమ పథకాల అమలు చేశారని చెప్పారు. రెండవ సారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని., హ్యాట్రిక్‌గా తను ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం రోజాకు అమరావతి రాజధాని సెగ తాకింది. ఆర్కే రోజాను చూసిన అమరావతికి చెందిన శ్రీవారి సేవకులు జై అమరావతి, జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. రోజాను జై అమరావతి అని పిలువలని శ్రీవారి సేవకులు రోజాను కోరారు. అందుకు నిరాకరించిన ఆర్కే రోజా దైవ సన్నిధిలో ఇలా చేయడం తగదని అక్కడ నుంచి వెళ్లిపోయారు.

### అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మాయికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు,కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

### నిరాశ్రయులకు దుప్పట్లు వితరణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి 7 హిల్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోలా లక్ష్మీపతి తల్లి కోలా బేబమ్మ 2వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్నూల్ వీధిలోని పట్టణ నిరాశ్రయుల బస కేంద్రంలోని 50 మంది నిరాశ్రయులకు దుప్పట్లు, దుస్తులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కోలా లక్ష్మీపతి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి 7 హిల్స్ ఆధ్వర్యంలో మా తల్లి వర్ధంతిని నిరాశ్రయులతో కలసి చేసుకోవడం మా తల్లి ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోశాధికారి బెల్లంకొండ సురేష్, రోహిత్, రామారావు, బసకేంద్ర సిబ్బంది శివ పాల్గొన్నారు.



## డీఎస్పీ మురళీధర్‌కు ఘన వీడ్కోలు



తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:ఎర్రచందనం అక్ర మ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్‌ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీ మురళీధర్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం టాస్క్ ఫోర్సు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కో లు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ విచ్చేసి డీఎస్పీ మురళీధర్ ను ఘనంగా సన్మానించి శ్రీవారి ప్రతిమను జ్ఞాపికగా అం దజేశారు. ఎస్పీ మాట్లాడుతూ దాదాపు 30ఏళ్లు పోలీ సు విభాగానికి డీఎస్పీ మురళీధర్ సేవలు అందిం జ చారని తెలిపారు. ఆయన టాస్క్ ఫోర్సుకు వచ్చాక పలు సంస్కరణలు తీసుకుని వచ్చారని, అన్ని పరిస్థి తులను ఎదుర్కొనే సత్తా ఉన్న అధికారి అని కొని యాడారు. అధికారులు నుంచి సిబ్బంది వరకు అంద రితో సుహృద్భావంతో మెలిగారని తెలిపారు. డీఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ టాస్క్ ఫోర్సులో పని చేయ డం దేవుని వృక్షాలకు సంరక్షకులుగా ఉండట మ న్నారు. తనను పొద్దుటూరు డీఎస్పీగా బదిలీ చేశారని, తన సర్వీసులో నక్సలిజం, కమ్యూనిజం, ఫ్యాక్షన్ ప్రాం తాల్లో సమర్ధవంతంగా పని చేసినట్లు చెప్పారు. సిబ్బ ంది దైవభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు, ఆర్‌ఐలు సురేష్ కుమార్ రెడ్డి, కృపానంద, చిరంజీవులు సీఐలు శ్రీని వాస్, సురేష్ కుమార్, ఏసీఎఫ్ శ్రీనివాసరావు, అడ్మిన్ ఆఫీసర్ రవిశంకర్, తిరుపతి, రైల్వే కోడూరు, కడప ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.ం

## సత్యవేడు వైసీపీ టికెట్ రేసులో రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ నాగిలేటి మనోహర్

సత్యవేడు, మేజర్ న్యూస్:సత్యవేడు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి అభ్యర్థిగా టికెట్ రేసులో విశ్రాంత బ్యాం కు మేనేజర్ నాగిలేటి మనోహర్ ఉన్నారు. నారాయణవనం మండలం తుంబూరు గ్రామానికి చెందిన నాగిలేటి మనోహర్ సత్యవేడు నాగలాపురం వరద య్యపాలెం మండలాల్లో బ్యాంక్ మేనేజర్గా పనిచేసి రిటైర్ అయ్యారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఆసామా జిక వర్గంలో ఆయనకు బంధువులు అనుచరులు ఉన్నారు

# రుయాలో కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్న

### ఏ వన్ కాంట్రాక్ట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి... ఏఐటియుసి డిమాండ్



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** రుయా హాస్పిటల్లో కార్మిక దోపిడీకి ఆర్థిక అరాచకాలకు పాల్పడుతూ కార్మికుల మధ్య చిచ్చు పెడుతూ కాంట్రాక్టును నిలబెట్టుకునేందుకు కాంట్రాక్టు యాజమాన్యం ప్రయత్నిస్తోందని దీనిపై హాస్పిటల్ యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ లు డిమాండ్ చేశారు. రుయా హాస్పిటల్లో 225 మంది. ఏ వన్ కాంట్రాక్ట్ యాజమాన్యం సరఫరా చేయ వలసి ఉండగా 90 మందితో గత మూడు సంవత్సరాల కాలంగా తక్కువ మందితో పనులు చేయించుకుంటూ ఎక్కువ మంది జీతాలు పొందుతున్నారని దీనిని గ్రహించిన ఏఐటియుసి నాయకత్వం సూపరిడెంట్ కు వినతిపత్రం సమర్పిస్తే తట్టుకోలేక కార్మికుల కార్మికుల మధ్య తగాదాలు పెట్టేందుకు ప్రయత్నం చేశారని కార్మికులపై దాడి చేసేందుకు ప్రయత్నం చేశారని ఫలితం లేని కారణంగా ప్రస్తుతం రుయా హాస్పిటల్లో శాంతి భద్రతలకు భగ్నం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నారని కార్మికులు కార్మికులు మధ్య తగాదాలు సృష్టించే పరిస్థితికి తీసుకువచ్చారని పారిశుద్ధ్య కార్మికులకు సెక్యూరిటీ కి మధ్య తగాదాలుగా దీనిని చిత్రీకరిస్తున్నారని రుయా హాస్పిటల్ పరిపాలన భవనం ముందు పారిశుద్ధ్య కార్మికులను పెట్టి సెక్యూరిటీ డౌన్ డౌన్ సెక్యూరిటీ. డౌన్ డౌన్ అని నినాదాలు ఇవ్వడంతో సెక్యూరిటీ వారు అందరూ ఏ వన్ కాంట్రాక్ట్ యాజమాన్యం కు వ్యతిరేకంగా సూపర్వైజర్లకు వ్యతిరేకంగా పరిపాలనా భవనం ఎదుట ధర్నాకు కూర్చోవడం జరిగింది. దీనితో పోలీసులు హాస్పిటల్ యాజమాన్యం దీనిపై సమగ్ర విచారణ చేపడతామని హామీ ఇవ్వడంతో సర్దుబాటు జరిగిందనిఅలాగే ఏఐటీయూసీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని దోషులపై కఠినంగా శిక్షించాలని ఏవన్ కాంట్రాక్టు రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్లిస్టులో పెట్టాలని వాడు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథం ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షులు కేవైరాజ ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేవర్స్ శ్రీరాములు వైయస్ మనీ. శివ ఉదయ్ కుమార్ సిహెచ్ శివకుమార్ గోవింద స్వామి బండి చలపతి రామకృష్ణ మరియు పారిశుద్ధ కార్మికులు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

### మద్యపాన నిషేధం పేరుతో

# మహిళలును మోసం చేసిన జగన్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్...** శ్రీకాళహస్తి మండలం, కాపు గున్నేరి పంచాయతీలో ఇంటింటికీ ప్రచారం కార్యక్రమాలు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు,పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో వినుత గారికి ఆహ్వానం పలికి ప్రచారం లో పాల్గొన్నారు.గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. చదువుకున్న యువత కి ఉద్యోగాలు లేవు, సిసి రోడ్డు లేవు, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం అస్సలు లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వినుత గారు ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ అధ్యక్షుడు తోట గణేష్ , ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ , నాయకులు కిషోర్, ముని కుమార్, వంశీ, తేజ , సురేష్ , జన బాలు, బతేయ్యా తదితరులు పాల్గొన్నారు.

### మృతులు కుటుంబానికి

# ఎమ్మెల్యే చేయూత



**, శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిరుపేదలు ఎ వరు చనిపోయిన వారికి 10000 పదివేల రూపా యలు ఎమ్మెల్యే. బియ్యపు మధుసూదన్ రెడ్డి అంది స్తున్నారు, తన కుమార్తె నిశ్చితార్థం అవడంతో హి ందూ సాంప్రదాయం ప్రకారం చనిపోయిన వారి ఇం టికి వెళ్ళకూడదు అని ఉండడంతో కర్మంత్రాలు అనం తరం నేడు మృతుని కుటుంబాలకు 30,000 వేల రూపా యలు ఎమ్మెల్యే సతీమణి బియ్యపు వాణిరెడ్డి అందజే శారు,శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, పెద్ద సింగమాల గ్రామానికి చెందిన నడిప య్య, సుబ్బరాయులు, భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తన కుమార్తె నిశ్చితార్థం అవ్వడంతో నాడు ఇవ్వలేని ఆర్థిక సహాయం ఒక్కొక్కరికి రూ.1 0,000 చొప్పున 30,000 రూపాయలను నేడు వారి కి ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణీ రెడ్డి పంపిణీ చేశారు, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. వైఎస ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## నిరాశ్రయులకు దుప్పట్లు వితరణ




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి 7 హిల్స్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోలా లక్ష్మీపతి తల్లి కోలా బేబమ్మ 2వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్నాల్ వీధిలోని పట్టణ నిరాశ్రయుల బస కేంద్రంలోని 50 మంది నిరాశ్రయులకు దుప్పట్లు, దుస్తులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు కోలా లక్ష్మీపతి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి 7 హిల్స్ ఆధ్వర్యంలో మా తల్లి వర్ధంతిని నిరాశ్రయులతో కలసి చేసుకోవడం మా తల్లి ఆత్మకు శాంతి కలుగుతుందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోశాధికారి బెల్లంకొండ సురేష్, రోహిత్, రామారావు, బసకేంద్ర సిబ్బంది శివ పాల్గొన్నారు.

## 6 న సర్పంచ్‌లు చలో అసెంబ్లీ..

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అపరిస్కృతంగా ఉన్న సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఆరవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచులంతా చలో అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని12918 గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 14 15 ఆర్థిక సంఘం ద్వారా పంపిన కోట్లాది రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఆ నిధులను రాష్ట్రప్రభుత్వం వెంటనే సర్పంచుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాలను వాలంటీలను గ్రామపంచాయతీలో సర్పంచుల ఆధీనంలోనే పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ నిధులను చట్టప్రకారం గ్రామపంచాయతీలకు ఇచ్చి మా సర్పంచ్ల చేతనే ఖర్చు చేయించాలని కోరారు.

# అవకాశం ఇవ్వండి అగ్రస్థానంలో నిలుపుతాను

### జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ అభ్యర్ధన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్...**దేశంలోనే అగ్రస్థానంలో తిరుపతిని నిలిపేందుకు ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అభ్యర్థించారు. గాంధీభవన్ లో శుక్రవారం జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ మునిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మార్ పల్లిలో మునిసిపల్ కార్మికుల సమస్యలపై జరిగిన సమావేశంలో తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వంలో చేయని విధంగా తిరుపతిని ఎంతో అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తిరుపతిని మహానగరంగా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలిపేందుకు తనతో పాటు మీరందరూ భాగస్వాములై ఎమ్మెల్యేగా ఆకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారుల అసోసియేషన్ సభ్యుల గతంలోని అన్ని సమస్యలు పరిష్కరించి ఇకపై ఏ సమస్య వచ్చినా మీకందరికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నగర ప్రజలకు ఏ సమస్య వచ్చిన మీకు అన్నగా తమ్ముడిగా స్నేహితుడిగా మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మాట ఇచ్చారు. గతంలో తిరుపతిలో ప్రజలు సమస్యలను అన్ని తెలుసుకుని వారికి ఇచ్చిన మాట ప్రకారం తిరుపతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. విశాలమైన రోడ్లు, విద్యుత్ దీపాలంకరణ, సుందరీకరణ, ఇరుకు సంధుల్లోనూ అంబులెన్స్‌లు, డబుల్ డెక్కర్ బస్సు పట్టేలా రోడ్లను విస్తరించామని వివరించారు. ఇందులో భాగంగా ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 5 స్లిప్వే రోడ్లు, 7 ఫ్రీలెప్ట్ లు, నగర సుందరీకరణ నిర్మాణాలను ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించగలిగామన్నారు. ఏ విషయంలోనైనా వెనక్కి తగ్గుతానేమో కానీ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. నగరాన్ని క్రైమ్ ఫ్రీ సిటీగా మారేలా ఐఓటి టెక్నాలజీ ఉపయోగించి 4వేల సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిసిస్తున్నామన్నారు. పరిశుభ్రత విషయంలో స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు అందుకుందంటె మునిసిపల్ కార్మికుల కృషితోనే సాధ్యమైందని, అలాంటి కార్మికులకు ఎల్లప్పుడూ అండగా వుంటానని హామీ ఇచ్చారు. తిరుపతిని మరింత అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలపాలంటే మీ అందరి ఆశీస్సులు అభిమానాలు నిండుగా తనపై చూపాలని, మీ వాడిగా మీ సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభు, సెక్రటరీ జలంధర్, కమిటీ ఇన్చార్జి సోమశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణరావు, సభ్యులు మెకానికులు పాల్గొన్నారు.

# హర్ ఏక్ కా నారా..చంద్రబాబు హమారా



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ముస్లింల కోసం చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గుర్తు చేసుకుందాం..జగన్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను అర్థం చేసుకుందాం.. అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు.. గాజుల ఖాదర్ బాషా అన్నారు. కుప్పం నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు చేసిన అభివృద్ధి తప్ప జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ మైనారిటీస్ అధ్యక్షులు జాకీర్ టీడీపీ సీనియర్ నాయకులు ఆన్సర్ మునాఫ్, ప్రచార కమిటీ నాయకులతో మస్జిద్ ఏ కుబా సమీపాన బాబాయి మఠం ఇంటింటికి వెళ్లి హర్ ఏక్ కా నారా చంద్రబాబు నాయుడు హమారా అని కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ..కుప్పం పట్టణ పాత బైపాస్ రోడ్డు 32 సెంట్లు భూమిని మైనార్టీ షాదీఖానా కొరకు కేటాయించారని కుప్పం పట్టణం నందు మైనారిటీలకు కమ్యూనిటీ సెంటర్ మైనార్టీ సెంటర్ ఆను కొని రూ.56 లక్షలతో షాదిమహల్ ఏర్పాటు చేశామన్నారు. కుప్పం నియోజక వర్గ మొత్తం కబ్రస్థానకు కాంపౌండ్ వాళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆర్ఎస్పేట మసీదు మరమ్మతులకు 10 లక్షల రూపాయలు ఎన్టీఆర్ కాలనీలో ఉన్న మసీద్ ఏ అలీ మరమ్మతులకు రూ.13 లక్షలు, అలాగే రామకుప్పం నందు గల షాది ఖానా నిర్మాణానికి రూ.10 లక్షలు, ముస్లిం మహిళలకు 500 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కింద నియోజక వర్గంలో 1629 మందికి సబ్సిడీ కింద రుణాలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. కుప్పం ఉన్నత పాఠశాలలో మైనార్టీల విద్యార్థుల కొరకు ఆంధ్ర రాష్ట్ర ఉర్దూ అకాడమీ ద్వారాశిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి సుమారు 40 కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్సీ భరత్ కుప్పానికి చేసింది శూన్యమన్నారు ప్రతి ముస్లింల నోట వినిపిస్తున్న మాట కుప్పానికి చేసిన అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే అని ప్రతి ఒక్కరూ తెలియపరుస్తున్నారని తెలిపారు. మాయ మాటలు చాలా రోజులు సాగవని వచ్చే ఎన్నికల్లో లచ్చ మెజారిటీ ఏ ధ్యేయంగా పని చేస్తామని మైనార్టీలు తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ నాయకులు ఇమ్రాన్ ముజాహిద్ పట్టణ అధ్యక్షులు ఉమర్ సలీం ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని మరింత అభివృద్ధి చేపట్టండి : ఎమ్మెల్సీ సిపాయి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరాన్ని మరింతగా అభివృద్ధి పరిచి ప్రపంచ వ్యాప్తంగా తిరుపతికి ఉన్న ఖ్యాతిని మరింత ఇనుమడింపచేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. నూతనంగా బాధ్య తలు చేపట్టిన కార్పొరేషన్ కమిషనర్ అతిథి సింగ్‌ను శుక్రవారం ఆమె ఛాంబర్‌లో పుష్ప గుచ్ఛాన్ని అందించి సత్కరించి అభినందనలు తెలిపారు.

### జీడి నెల్లూరు నియోజకవర్గంలో

# అభివృద్ధి పనులకు ఐఓసిఎల్ రూ.65 లక్షల ఆర్థిక సాయం

### - జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు



జేసీకి చెక్కు అందజేస్తున్న ఐఓసిఎల్ అధికారులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో రెండు అభివృద్ధి పనులకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రూ.65 లక్షలు అందించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం జేసి క్యాంపు కార్యాలయంలో ఐఓసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ యోహాన్ కుమార్ ఐఓసిఎల్ తరఫున రూ.65 లక్షల చెక్కును జేసికి అందించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఎస్.ఆర్ పురం మండలం పిళ్ళారికుప్పంలో కమ్యూనిటీ హాల్, గంగాధరనెల్లూరు మండలం ఆవులపురిలో మైనారిటీ కాలనీ వద్ద సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణానికి రూ.65 లక్షల చెక్కును అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐఓసిఎల్ అధికారులు డిప్యూటీ జనరల్ మేనేజర్ కెవివి సతీష్ కుమార్, సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ బాలమురుగన్, ఆపరేషన్స్ మేనేజర్ చిన్నారి రఘు వంశీలు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్ - మాజీ ఎంపీ చింతామోహన్




**సత్యవేడు, మేజర్ న్యూస్:** సీఎం జగన్ దళిత ద్రోహి అని మాజీ ఎంపీ చింతమోహన్ ఆరోపించారు. సత్యవేడులో శుక్రవారం చింతా మోహన్ ఆధ్వర్యంలో మార్పు కావాలంటేనే కాంగ్రెస్ రావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంచి పెడుతూ ప్రచారాన్ని నిర్వహించారు అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలతో పదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్రానికి దుగరాజపట్నం మన్నవరం బెల్ ప్రాజెక్టులను తీసుకొస్తే దానిని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో దళితుల పట్ల అంటరానితనం రాజ్యమేలుతోందని విమర్శించారు. ఎలాంటి నేరం చేయని దళితుడు, అమాయకుడైన కోడి కత్తి శీనును జగన్ ప్రభుత్వం ఐదేళ్లుగా జైల్లోనేలి ఉంచి అతని కుటుంబానికి మానసిక క్షోభకు గురి చేస్తున్నదని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇళ్లు కట్టుకోమని పేదలకు చెప్పి, ఇల్లు కట్టుకున్న పేదలకు ఒక పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తిరుపతిని రాష్ట్ర రాజధానిగా చేస్తామని తెలిపారు. వీరబ్రహ్మేంద్రస్వామి రాసిన కాలజ్ఞానం లో కూడా తిరుపతి రాజధాని అవుతుందని పేర్కొన్నట్లు తెలిపారు.

### ఐఏఎస్ అధికారులు అధికార పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి

# సన్మానం చేయడం సిగ్గుచేటు..

### - ఈ విషయంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు వెళతాం..




**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారులు లక్ష్మీషా, అతిథి సింగ్‌లు అధికారపార్టీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి కలవడం సన్మానించడం వెనక ఆంతర్యం ఏంటని, కలెక్టర్, కమిషనర్ల వ్యవహార తీరును తప్పుపడుతూ.. జనసేన, టిడిపి నేతలు కిరణ్ రాయల్, ఊకా విజయ్ కుమార్లు శుక్రవారం మీడియా ముఖంగా ప్రశ్నించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క మెజి స్ట్రేట్ హోదాలో ఉండి అధికార పార్టీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి కలవడం స్థానిక ప్రజల్లో ఎన్నో అనుమానాలు కలగజేస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్థానికంగా పోటీ చేసే అభ్యర్థులను కలిసి శాలువాలు కప్పి సన్మానాలు చేస్తూ వారితో లాలూచీపడితే.. ప్రతిపక్ష నేతలు రానున్న ఎలక్షన్ ఎలా చేస్తారని, అధికార యంత్రాంగం ప్రతిపక్ష పార్టీలకు ఎలా సహకరిస్తుందని ప్రశ్నించారు. జనసేన, టిడిపి లీగల్ టీం సహాయంతో దీనిపై ఎలక్షన్ కమిషన్ దృష్టికి, చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళతామని వాపోయారు. రాష్ట్రంలో ఉన్న ఫలంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికా రులను ఎందుకు మారుస్తున్నారని, ఇలాంటి చర్యలపై ఎలక్షన్ కమిషన్ దృష్టి సారించాలని కోరారు. దొంగ ఓట్లలో అవినీతికి పాల్పడ్డ ఐఏఎస్ అధికారిని గత కొద్దిరోజుల క్రితమే సస్పెండ్ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అంటే మాకు ఎంతో గౌరవం ఉందని, కానీ మీరు అధికార పార్టీ నేతలకు ఊడిగం చేయడం లాంటి వాటిని జనసేన, టిడిపిలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. రేపు తిరుపతిలో, రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే ఎన్ని కలు నిష్పక్షపాతంగా జరుగుతాయని అనుమానం వ్యక్తం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి జైలుకు వెళుతూ తనతో ఐఏఎస్ అధికారులను, పారిశ్రామికవేత్తలను వెంటబెట్టుకొని జైలుకు తీసుకువెళ్లారన్నారు. గత ఎన్నికలలో అధికార పార్టీ నేతలు పెద్ద ఎత్తున దొంగ ఓట్ల నమోదుకు పాల్పడ్డారని, ఇప్పుడు కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఐఏఎస్ అధికారులు వైసీపీ నేతలను కలవడం చూస్తుంటే ప్రతిపక్ష జనసేన, టిడిపి పార్టీలపై కుట్రలు పన్నుతున్నారేమోనని, ఇలాంటి చర్యలను దీటుగా ఎదుర్కొంటామని అధికార పార్టీ నేతలను సంబంధిత అధికారులను వారు హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, లీగల్ సెల్ న్యాయవాదులు విజయభాస్కర్, జనార్ధన్, జనసేన, రఘు, గుట్టా నాగరాజు, రమేష్ నాయుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరికి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కావాలి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ సీఎం జగన్ రావాలి.. చంద్రగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కావాలి అంటూ చంద్రగిరి ప్రజలు ముక్తకంఠంతో నినదించారు. మండలంలో పనబాకం, కల్ రోడ్డు పల్లి, యం.కొంగరవారి పల్లి, ఐతేపల్లి అగరాల పంచాయతీలలో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి ' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మహిళలు, పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. గజ మాలలతో సత్కరించారు. అన్ని పంచాయతీల్లో పార్టీ జెండా ఆవిష్కరణలు చేసిన మోహిత్ రెడ్డి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మా నమ్మకం నువ్వే జగనన్న శీర్షికన రూపొందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డ్ లను ఆయన ఆవిష్కరించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలకు సచివాలయ వ్యవస్థను చేరువ చేసి పరిపాలనను మరింత సులభతరం చేశారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొనియాడారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని భావిస్తేనే ఓటు వేయండని ధైర్యంగా అభ్యర్థించే హక్కు ఒక్క వైఎస్ఆర్సీపీకి మాత్రమే ఉందన్నారు. కుల మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందజేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నాడు-నేడు కింద పాఠశాలలు అభివృద్ధితో పాటు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, విద్యాకానుక అందజేస్తూ కార్పొరేట్ విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. దేశంలోనే వృద్ధులకు రూ. 3 వేల పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలుస్తుందన్నారు. రైతన్నల కోసం వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో భరోసా కల్పించారన్నారు. ఎన్నికల ముందు సీఎం జగనన్న ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశారన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం కొనసాగాలంటే తిరిగి సీఎం జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు వివరించారు. మీ పంచాయతీలో ఇంత అభివృద్ధి జరిగిందంటే.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతోనే సాధ్యమైందన్నారు మోహిత్ రెడ్డి. ఒక్క ప్రభుత్వ పథకాల అమలుకు పరిమితం కాలేదన్నారు. నన్ను నమ్మి ఓటు వేసి గెలిపించిన నా ప్రజలను.. నా కుటుంబ సభ్యులుగా భావించి నా సంపాదనలో 70 శాతం నియోజకవర్గ ప్రజలకు ఖర్చు చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించిన సందర్భాన్ని ప్రస్తావించారు. ఆ మేరకు ప్రజలకు పండుగల సమయాల్లో కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో దేశంలోనే ఏ ఎమ్మెల్యే చేయలేనంతగా సాహసం చేసి, ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవ చేశారన్నారు. సొంత నిధులు ఖర్చు చేసి ప్రజలకు పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, మాస్కులు, సానిటైజర్లు, ఆనందయ్య మందులు, విపత్తుల సందర్భాలలో కూడా ప్రజలకు అండగా నిలిచామని తెలియజేశారు. నేటి యువతకు ఎమ్మెల్యే స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన తనయుడిగా 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.. ఆయన సేవాతత్వాన్ని రెట్టింపుగా కొనసాగిస్తానని మాట ఇస్తున్నాను.. మీ బిడ్డగా, మీ అన్నదమ్ముడిగా అభిమానించి.. ఓటు వేసి ఆదరించి ఆశీర్వదించాలని మోహిత్‌రెడ్డి విన్నవించారు. మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ప్రజలు ఆస్వాదించారు. పనబాకం పంచాయతీలో రూ.9 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.. కల్ రోడ్డు పల్లి పంచాయతీలో రూ. 6 కోట్లతో, యం. కొంగరవారి పల్లిలో రూ. 9.85 కోట్లు, ఐతేపల్లి అగరాలలో రూ.6 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పనబాకం ప్రజలకు రూ.28.06 కోట్లు అందజేశామన్నారు. కల్ రోడ్డు పల్లిలో రూ.17.38 కోట్లు, యం. కొంగర వారి పల్లిలో రూ.18.41 కోట్లు అందజేసినట్లు తెలిపారు. మోహిత్‌రెడ్డి వెంట ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పీటిసి యుగంధర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, దక్షిణ డివిజన్ పార్టీ అధ్యక్షులు దేవారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



## పుష్పలతకు వైసీపీ టికెట్ ఇస్తే అఖండ మెజారిటీతో గెలువు ఖాయం


జగన్ మోహన్ రెడ్డిని కలసిన పుష్పలత (దాచిన చిత్రం)

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గానికి, ప్రజలకు, ముఖపరిచయస్తుడు, సంతవేలూరు పంచాయతీ, కువ్వాకులి గ్రామముకు చెందిన మదగళం శిఖామణి-కమలమ్మ కోడలు మదగళం పుష్పలత సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని స్థానిక నియోజకవర్గం ప్రజలు కొందరు కోరుకుంటున్నారు. ఈమె భర్త ఆశీర్వాదం పోలీస్ శాఖలో చిత్తూరు నందు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ, ప్రజల మన్ననలు పొందారు. సత్యవేడు నియోజకవర్గంలోని నాగాలాపురం, పిచ్చాటూరు, వరదయ్యపాలెం, సత్యవేడు ప్రాంతాలలో సుమారు 12 సంవత్సరాలు ఎస్ఐగా పనిచేసి, ప్రజల మధ్య స్నేహభావంతో మెలిగి, సేవలు అందించారు. పుష్పలత అదే సమయంలో అనేక సామాజిక సేవలు చేపట్టి, నిత్యం ప్రజలతో మమేకమయ్యేవారని పేరుంది. ఈమె బిఏ(పొలిటికల్ సైన్స్)పట్టా పొంది ఉండి,2019 లో కూడా సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఆశించిన వారిలో మొదటి స్థానంలో ఉన్న విషయం ప్రజలకు తెలిసిందే. వైసీపీ అధిష్టానం పుష్పలతను గుర్తించి, సత్యవేడు ఎస్‌సి రిజర్వ్డ్ స్థానానికి టికెట్ ఇచ్చిన, గెలుపు పొందే అవకాశం మెండుగా ఉందని ఆమె అభిమానులు తెలిపారు.

## మృతిని కుటుంబానికి వైఎస్ఆర్ ప్రమాద బీమా



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం మండలంలోని ఇందిరానగర్ సచివాలయం పరిధిలోని ,పద్మావతిపురంకు చెందిన దారా రామ ప్రసాద్ ప్రమాదవశాత్తూ తమిళనాడులో మరణించిన విషయం విధితమే! అతని కుటుంబానికి వైఎస్సార్ ప్రమాద బీమా తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు మిగతా 4లక్షల 90వేల రూపాయలు వారి ఖాతాలో జమ అవుతుంది అని, పంచాయతి సెక్రటరీ హబీబ్, సర్పంచ్ సల్ల వీరభద్రయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మజ తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుదూర్ పాల్గొన్నారు.

## 6 న రా కదలిరా సభను విజయవంతం చేయండి



**కార్వేటినగరం. మేజర్‌న్యూస్:** ఈ నెల 6న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రా కదిలిరా బహిరంగ సభ రామానాయుడు పల్లి బస్టాండ్ సమీపంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభ నిర్వహించడం జరుగుతుందని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీ నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో దేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు దామోదరం, థామస్ తమ్ముడు నిధి, గంగాధర్ నెల్లూరు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ యాదవ్, రవి యాదవ్, మురళి, వాసుదేవ రెడ్డి, నౌషాద్, కుమార్, దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## భూమన్‌కు సత్కారం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** శ్వేత డైరెక్టర్‌గా రెండవసారి పదవిబాధ్యతలు స్వీకరించిన భూమన్ సుబ్రమణ్యం రెడ్డిని జెన్ అకాడమీ కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ శుక్రవారం శ్వేత భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీతను జ్ఞాపకగా అందజేసి శాలువుతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. సేవలకు మార్గంగా నిలిచిన భూమన్ రెండవసారి శ్వేత డైరెక్టర్ కావడం అభినందనీయమన్నారు. క్రీడల పట్ల ఆయనన్న ఆదరణ సూచనలు మేరకు జెన్ అకాడమీ సంస్థను 2004లో స్థాపించి వేలాదిమంది క్రీడాకారులకు ఉచిత శిక్షణ నిస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఇందులో క్రీడాకారులు పోలూరు నాగార్జున రావు, అచ్యుతనంద, సూర్య, చరణ్ ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి తిరుపతిని అగ్రస్థానంలో నిలుపుతా

**– జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ అభ్యర్థన**



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** దేశంలోనే అగ్రస్థానంలో తిరుపతిని నిలిపేందుకు ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అభ్యర్థించారు. గాంధీభవన్ లో శుక్రవారం జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ మునిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మార్‌పల్లిలో మునిసిపల్ కార్మికుల సమస్యలపై జరిగిన సమావేశంలో తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వంలో చేయని విధంగా తిరుపతిని ఎంతో అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తిరుపతిని మహానగరంగా తీర్చిదిద్ది అగ్రస్థానంలో నిలిపేందుకు తనతో పాటు మీరందరూ భాగస్వాములై ఎమ్మెల్యేగా ఆకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారుల అసోసియేషన్ సభ్యుల గతంలోని అన్ని సమస్యలు పరిష్కరించి ఇకపై ఏ సమస్య వచ్చినా మీకందరికి అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. నగర ప్రజలకు ఏ సమస్య వచ్చిన మీకు అన్నగా తమ్ముడిగా స్నేహితుడిగా మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని మాట ఇచ్చారు. గతంలో తిరుపతిలో ప్రజలు సమస్యలను అన్ని తెలుసుకుని వారికి ఇచ్చిన మాట ప్రకారం తిరుపతిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. విశాలమైన రోడ్లు, విద్యుత్ దీపాలంకరణ, సుందరీకరణ, ఇరుకు సంధుల్లోనూ అంబులెన్స్‌లు, డబుల్ డెక్కర్ బస్సు పట్టేలా రోడ్లను విస్తరించామని వివరించారు. ఇందులో భాగంగా ఎక్కడ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు, 5 స్లిప్వే రోడ్లు, 7 ఫ్రీలెప్ట లు, నగర సుందరీకరణ నిర్మాణాలను ప్రజల జీవనప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించగలిగామన్నారు. ఏ విషయంలోనైనా వెనక్కి తగ్గుతానేమో కానీ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. నగరాన్ని క్రైమ్ ఫ్రీ సిటీగా మారేలా ఐటిటి టెక్నాలజీ ఉపయోగించి 4వేల సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిసిస్తున్నామన్నారు. పరిశుభ్రత విషయంలో స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులు అందుకుందంటే మునిసిపల్ కార్మికుల కృషితోనే సాధ్యమైందని, అలాంటి కార్మికులకు ఎల్లప్పుడూ అండగా వుంటానని హామీ ఇచ్చారు. తిరుపతిని మరింత అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలపాలంటే మీ అందరి ఆశీస్సులు అభిమానాలు నిండుగా తనపై చూపాలని, మీ వాడిగా మీ సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ద్విచక్ర వాహనాల అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభు, సెక్రటరీ జలంధర్, కమిటీ ఇన్చార్జి సోమశేఖర్, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మణరావు, సభ్యులు మెకానికులు పాల్గొన్నారు.



## క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో విద్యార్థుల ప్రతిభకు పట్టం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని ఐ.ఆర్.ఎం కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ ప్లేసెమెంట్స్ నందు వివిధ ఎం.ఎన్.సి కంపెనీలు పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ బి.ఎం.దయానిధి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి అకాడమిక్ డెవలప్మెంట్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ వల్ల స్టూడెంట్స్ సామర్థ్యాలు పెరిగాయని తెలిపారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా. వై. మధుసూధనరెడ్డి మాట్లాడుతూ బ్రాండ్ 4 బ్రాండ్ నందు 4 మంది, రాండ్యాడ్ ఇండియా నందు 19 మంది, పల్లె టెక్నాలజీస్ నందు నలుగురు ఎంపికైనట్లు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. అంతేకాకుండా మరిన్ని కంపెనీస్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.లక్ష్మి దేవి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఇతరులు నా స్థలంలో గుడారాలు వేయడం తగుదు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** వారసత్వ ఆస్తి మా స్థలంలో కొందరు గుర్తుతెలియని గుడారాలు వేశారని రవి ఆవేదన వ్యక్తంచేశారు. గడచిన ఐదారు రోజులుగా రేణిగుంట మండలం కరకంబాడి గుట్టపై దాదాపు 2వేలమంది గుడారాలు వేసే ఆక్రమణకు పాల్పడుతున్నారు అని రవి మీడియా ముందు అవేదన వ్యక్తం చేస్తు తన పిత్రార్జితంగా స్థలం తనకు సంక్రమించిందన్నారు. స్థల వివాదం కోర్టులో ఉందన్నారు. తన వద్ద ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందని తన స్థలంలో గుడారాలు వేయడాన్ని తప్పు పట్టారు. తన స్థలంలో గుడారాలు వేసిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారిగా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్‌ను కలుస్తామని తెలిపారు. స్థానికులతో కలిసి ఫిర్యాదు చేయడానికి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు.

## గడప గడపలో జగనన్నపై వెల్లువెత్తిన అభిమానం...

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలుతో జనం నుంచి ఆయన బిడ్డ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని తప్పకుండా సాయం చేస్తామని అక్కడి మహిళలు మాట ఇచ్చారు. చంద్రగిరి మండలం చిన్న రామాపురం పంచాయతీ, భీమవరం హరిజనవాడ, చిన్న రామాపురం, కందుల వారి పల్లి పంచాయతీ పాత పాటివారిపల్లి, బి.కొంగర వారి పల్లి గ్రామాల్లో శుక్రవారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు గురించి ప్రతి గడపలో వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అర్హతే ప్రామాణికంగా లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేసిన సంక్షేమ సారథి జగనన్న ప్రభుత్వంను స్థానిక ప్రజలు స్వాగతించారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ముందుండి సాయం చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి సేవలను ఎన్నటికీ మరవబోమని స్థానిక మహిళలు తమకు జరిగిన మేలును గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపట్ల అన్ని కాలనీల వాసులు సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తామని అక్కడి యువత ముందుకు వచ్చి జేజేలు పలికారు.

**సమస్యలు వింటూ.. పరిష్కారం చేస్తూ..**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్థానిక ప్రజలతో మమేకమై అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తన వెంట వచ్చిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైకాపా నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



# ఘనంగా దర్శకులు విశ్వనాథ్ వర్ధంతి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** తెలుగు చలనచిత్రానికి గౌరవంతో పాటు తెలుగువారికి గుర్తింపు తెచ్చిన గొప్ప దర్శకులు కె విశ్వనాథ్ అని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. కళాతపస్వి కె విశ్వనాథ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాయలసీమ రంగస్థలం కళాకారుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు నటించిన ఆత్మగౌరవం సినిమాతో దర్శకుడుగా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన కే విశ్వనాథ్ మొదటి సినిమాతోనే నంది అవార్డును గెలుపొందారని గుర్తు చేశారు. భారతీయ కళల నేపథ్యంలో ఆయన తీసిన శంకరాభరణం, సాగర సంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం వంటి సినిమాలను మనదేశంలో సంగీతానికి ఉన్న ప్రాధాన్యతను వివరించాయని కొనియాడారు. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ పాల్కే పురస్కారాన్ని అందజేసిందని అదేవిధంగా పద్మశ్రీ కూడా ఆయనను వరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం సభ్యులు శాంబోల హరినాథ్, మల్లారపు రవి ప్రసాద్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, జయంత్ కుమార్, ఏ ఎల్ మురళీకృష్ణ, డీఎంకే గణేష్, బాలాజీ, చంద్రబాబు నాయుడు, రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బోయకొండలో అన్నదాన సేవ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శ్రీ బోయ కొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులకు అన్నదాన సేవ నిర్వహించారు. ఆలయ అధికారులు అన్నదాన సేవ కేంద్రం వద్ద భక్తులకు అన్న ప్రసా దాలు వడ్డించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. అన్నదాన సేవకు భక్తులు విరివిగా విరా ళాలు అందించాలని కోరారు. ప్రతి శుక్రవారం నిర్వహించే అన్నదాన సేవను మరింత విస్తరిం చి అన్ని రోజులు అన్నదాన సేవ చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఆలయ ఈవో చంద్రమౌళి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మదర్ థెరిసా కళాశాలలో ప్రారంభమైన ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్



**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్, బెంగళూరుకు చెందిన సెనాప్సిస్ అనే సాఫ్ట్వేర్ సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న ప్రాజెక్టు ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభమైందని, ఈ ఎగ్జిబిషన్ నేడు రేపు కొనసాగుతుందని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తెలిపారు. మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మరియు వివిధ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిసి సంయుక్తంగా తయారుచేసిన సుమారు 70 ప్రాజెక్టులను ఇప్పటివరకు పలమనేరు, పరిసర ప్రాంత ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 1500 మంది ఈ ఎగ్జిబిషన్ కు హాజరై ప్రాజెక్టులను పరిశీలించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, హెచ్ఓడి రామ్మూర్తితో పాటుగా మండల విద్యాశాఖ అధికారి కే.వేణుగోపాల్ రెడ్డి, అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ టీ.ఎస్.సురేష్, సినాప్సిస్ కంపెనీ ప్రతినిధి సి.స్వాతి, పద్మనాభన్ కుమార్, జూరీ సభ్యులు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యవేడు తహసిల్దార్‌కు ఘనంగా వీడ్కోలు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దార్ షేక్ జరీనాకు రెవెన్యూ అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ డిటి రవిచంద్ర బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది బదిలీ అయిన తహసిల్దార్ షేక్ జరీనాకు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికలతో సంబంధం ఉన్న రెవెన్యూ అధికారులను బదిలీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో స్థానిక తహసిల్దారు షేక్ జరీనాను అన్నమయ్య జిల్లాకు బదిలీ చేయడం జరిగింది. దీన్ని పురస్కరించుకొని సత్యవేడు రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ షేక్ జరినాను సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేష్,జూనియర్ అసిస్టెంట్ జీవకల, మండల సర్వేయర్ వెంకటేశులు, సచివాలయ సర్వేయర్లు గిరి, శశికళ, నవీన్, వీఆర్వోలు రమేష్, శేఖర్, విక్రాంత్, నాగార్జున, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుధా, మాధురి పలువురు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుతాం

## - ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ హామీ



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:** మహా నగరాలకు దీపిక అభివృద్ధి చెందిన తిరుపతిని నెంబర్ వన్ స్థానంలో నిలపడమే తన ప్రధాన లక్ష్యమని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ పొన్నాల చంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తిరుపతి బులియన్ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూమన అభినయ్ పాల్గొని ప్రసంగించారు. సరికొత్త హంగులతో ఎన్నడూ లేని విధంగా తిరుపతి నగరాన్ని మహానగరంగా సరికొత్త అంగులతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పటికే స్మార్ట్ సిటీగా అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్న ఆధ్యాత్మిక నగరంలో ప్రజలకు అవసరమైన డబుల్ డెక్కర్ బస్సును తీసుకొచ్చి పరుగులు పెట్టిస్తున్నామన్నారు. దేశంలోనే హైదరాబాద్ తర్వాత డబుల్ డెక్కర్ బస్సు కలిగిన మరో ఏకైన నగరం తిరుపతి అని గర్వంగా తెలియజేస్తున్నామన్నారు. ఇక దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా శ్రీనివాస సేతు ఫ్లై ఓవర్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చాంఅని చెప్పారు. అలాగే రోడ్లు విస్తరణతో మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా జగనన్న ఆశీర్వాదంతో తిరుపతి మహానగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాంఅన్నారు. రెట్టింపుతో తిరుపతిని మరింత అభివృద్ధి చేసేందుకు చేస్తున్న తనకు రానున్న ఎన్నికల్లో మీ అందరికీ సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా గెలిపించాలని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూమన అధినేను ఘనంగా సత్కరించారు. తిరుపతి బులియన్ గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, అసోసియేషన్ నేత, జితు జువెలరీ షోరూం అధినేత జితేంద్రకుమార్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# 'మన చంద్రగిరి' యాప్‌ను ఆవిష్కరించిన మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం, తుడా సహాయంతో రూ.950 కోట్లతో పల్లెల్లో ప్రగతి పనులు పూర్తి చేసి గ్రామాలకు కొత్తరూపు తీసుకు రావ డం జరిగింది. ప్రతి ఊరికీ అద్దంలా మెరిసే సీసీ రోడ్లు, రోడ్లకు రెండు వైపులా పచ్చని చెట్లు, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, రచ్చబండలు, జగనన్న సమావేశ మందిరాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు, గ్రంథాలయాలు ఇలా ఎన్నో సదుపాయాలు కల్పించడం జరిగింది. అయితే ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, ఖర్చు చేసిన నిధుల వివరాల సమాచారంను ప్రజలందరికీ తెలిసేలా ప్రత్యేక యాప్‌ను రూపొందించడం జరిగింది. 'మన చంద్రగిరి' ప్రజా యాప్ ను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. చంద్రగిరి మండలం ఐతే పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పల్లెల్లో చేసిన 'ప్రగతి' నివేదికను పది మందికి తెలియ పరిచేలా తయారైన యాప్‌ను ప్రారంభం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను తమ సెల్ ఫోన్ లోని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో జన్మించి ఇతర దేశాలలో ఉంటున్న వారంతా తమ గ్రామంలో జరిగిన అభివృద్ధి పను లను ఈ యాప్ ద్వారా తెలుసుకునే వెసులుబాటు ఉందన్నారు. అభి వృద్ధి ఎక్కడ జరిందని ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలకు 'మన చంద్రగిరి 'యాప్ పూర్తి సమాధానం చెబుతుందని స్పష్టం చేశారు. యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఐతేపల్లి, అగరాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# రక్తహీనత సమస్యకు చికిత్స కన్న నివారణే ఉత్తమ మార్గం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రక్తహీనత సమస్యకు చికిత్స కన్న నివారణే ఉత్తమ మార్గమని తిరుపతి జిల్లా ప్రజా ఆరోగ్య నర్సింగ్ అధికారిని బేబీరాణి పేర్కొన్నారు. డిపిఎమ్ఓ డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వివిధ సచివాలయ పరిధిలోని హెల్త్ క్లినిక్ కేంద్రాల్లో గర్భవతులకు, పిల్లలకు రక్తహీనతకు సంబంధించి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం సత్యవేడు పట్టణం ఉలవచేను వైయస్సార్ హెల్త్ క్లినిక్ కేంద్రంలో గర్భవతులకు,పిల్లలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా ఆరోగ్య నర్సింగ్ అధికారిని బేబీరాణి మాట్లాడుతూ శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా తయారవడం వల్ల ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గిపోయి రక్తహీనతకు దారితీస్తుంది అన్నారు. తగినంత ఐరన్,పోలిక్ ఆసిడ్, రాగి, జింక్, విటమిన్స్ శరీరంలో లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని ఆమె వివరించారు. రక్తహీనత వల్ల తరచూ తలనొప్పి రావడం,చాతిలో నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. గర్భవతులుగా ఉన్నప్పుడు సమతుల్య ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంతకుమునుపు రక్తహీనతకు సంబంధించి ఆన్లైన్లో నమోదు రికార్డుకు, క్షేత్రస్థాయి గణాంకాల తేడాలపై రికార్డును జిల్లా ఆరోగ్య అధికారులు రికార్డులను పరిశీలించారు. తదనంతరం 14 మంది కౌమార యుక్త వయసు బాలబాలికలకు, 21 మంది గర్భవతులకు, 10 మంది పిల్లలకు, మరో పదిమంది బాలింతలకు హిమోగ్లోబిన్ శాతానికి సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆరోగ్య ఎస్ఓ నాగేంద్ర కుమార్, ప్రకాష్, దాసుకుప్పం పిహెచ్సిఎం పిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి, ఎంఎల్ హెచ్పి మేఘన, ఏఎన్ఎంలు సహాయమేరి, రోస్లిన్, యమున, స్వాతి, ఆశా వర్కర్లు వెంకటలక్ష్మి, ద్రాక్షాయని తదితరులు పాల్గొన్నారు.

# పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా. సునీల్ కుమార్ పరిచయ కార్యక్రమం

**బంగారుపాల్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలంలోనీ కామరాజు గెస్ట్ హౌస్ నందు పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులు మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైయస్ఆర్సీపీ పార్టీని ఆదరించాలని రాబోయే 2024 ఎలక్షన్‌లో పూతలపట్టు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అదేవిధంగా రెండవసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మన రాష్ట్రంలో 175 సీట్లు అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సోమశేఖర్,మండల కన్వీనర్ పాలేరు రామచంద్ర రెడ్డి, ఎంపిపి, అమరావతి,వైస్ ఎంపిపిలు శిరీష్ రెడ్డి, జయకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయరెడ్డి, మార్కెట్ చైర్మన్ నారే, సోమశేఖర్ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు శరత్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి, యువత ఉపాధ్యాయులు మహేంద్ర మంజు, నాయకులు ప్రవీణ్ రెడ్డి,ప్రభు నాయుడు, సర్దార్, సర్పంచులు ఎంపీటీసీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోరబాట్లకు తావు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేయండి

### : ఓటర్ నమోదు అధికారి అదితిసింగ్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ స్పష్టం చేశారు. కచ్చపి ఆడిటోరియంలో శుక్రవారం బూత్ లెవల్ ఆఫిసర్లు, సెక్టోరల్ ఆఫిసర్లతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనలు, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఓటర్ జాబితాను మరింత క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైన పొరబాట్లు జరిగాయా అన్న విషయం పరిశీలించి, మృతి చెందిన ఓటర్లను తొలగించేటప్పుడు డెత్ సర్టిఫికేట్ తీసుకున్నారా లేదా అన్న విషయాన్ని ప్రస్తావించారు. కొత్త ఓటర్లను నమోదు ప్రక్రియలో ఎన్నికల నిబంధనలు అనుసరించి నమోదు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించి తగు నివేదిక తయారు చేయాలన్నారు. ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం ఓటర్ నమోదు అదనపు అధికారులు అర్బన్ తాహాసిల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్.ఈ మోహన్, ఆర్వో సేతుమాధవ్, సెక్టోరల్ ఆఫిసర్లు, బిల్వోలు పాల్గొన్నారు.

## పురాతనమైన శివాలయం సందర్శన

### - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీ నివాసులు

**శ్రీకాళహస్తీ, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణానికి అతి దగ్గరలో ఉన్న చుక్కలనిడిగల్లు ఎస్టీ కాలనీ నందు పురాతనమైన శివలింగాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి, చండికేశ్వర స్వామి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణానికి సమీప గ్రామమైన చుక్కలనిడిగల్లు గ్రామంలో ఎస్టి కాలనీ నందు చాలా పురాతనమైన శివాలయం ఆనవాళ్లు కనిపిస్తున్నాయని కాబట్టి ఈ విషయాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి శ్రీవాణి ట్రస్టు ద్వారా కానీ నిధులు మంజూరు చేసి వెంటనే ఈ దేవాలయం ఇప్పుడు నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా ఏంపేడు ఉన్న శివాలయం, వెలమపాడు గ్రామంలో ఉన్న శివాలయం తొండమనాడు ఉన్న శివాలయం ఈ నాలుగు శివాలయాలు కూడా జీర్ణోదరణకు నోచుకోకుండా ఉన్నాయి. ఈ నాలుగు దేవాలయాల గురించి ఎమ్మెల్యేతో చర్చించి అధికారుల ద్వారా వెంటనే పుణ్య నిర్మాణం చేయాలని ఆలోచిస్తున్నాం అని తెలియజేశారు. అదేవిధంగా



ఈ శివాలయానికి ధూర్జటి మహాకవికి ఆ శివలింగానికి అనుబంధంగా ఉందని ఆ గ్రామ పెద్దలు తెలియజేశారు ధూర్జటి మహా ముని ఆ శివలింగానికి అనునిత్యం ప్రత్యేక పూజలు చేసే వారిని గ్రామ పెద్దలు దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వెంటనే నిర్మాణాన్ని కూడా ఎంత అవకాశం ఉంటే ఎమ్మెల్యే చర్చించి పునర్నిర్మాణం కృషి చేస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుక్కలనిడిగల్లు సర్పంచ్ చుక్కల కిరణ్, దేవస్థానం సపతి కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి

### - తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న అవినీతి తిమింగలాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రధానంగా చిత్తూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపైన పత్రికలలో పతాక శీర్షికలు కథనాలు ప్రచురితమవుతున్నాయి. ప్రజలకి కనీసమైన సేవ అందించకుండా మున్సిపల్ నిధులను ,మున్సిపల్ ఉన్నతాధికారి తన సిబ్బంది కలిసి వాటాలేసుకుని పంచుకుంటున్నారని. మునిసిపల్ సిబ్బంది ఉపయోగిస్తున్న వాహనాలకు ఇంధనం కుంభకోణం పెద్ద ఎత్తున జరిగిందని, మున్సిపాలిటీ లోని పారిశుద్ధ్య ప్రక్రియకు ఉపయోగించే వాహనాలు ఇతర వాహనాలు పేరిట మున్సిపాలిటీలో మున్సిపల్ వాహనాలకి డీజల్, పెట్రోల్ నింపినట్లు అక్రమ బిల్లులు సమర్పించి నిధులు డ్రా చేసి స్వాహా చేస్తున్నారన్నారు. వాహనాల మరమ్మతు పేరుతో నకిలీ బిల్లులు సమర్పించి నిధులు స్వాహ చేస్తున్నారన్నారు. రెవిన్యూ విభాగంలో జనన, మరణాల ధ్రువ



జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న తెలుగుదేశం నాయకులు

పత్రాలు, ఇతర పత్రాలు, వాటర్ కనెక్షన్స్ కు ముడుపులు చెల్లిస్తేగాని అనుమతి ఇచ్చేటువంటి పరిస్థితి లేదని, టౌన్ ప్లానింగ్‌లో అవినీతి అధికారులు దందాకి అడ్డుఅదుపు లేకుండా పోతుందని నాలుగు అంతస్తులు నిర్మాణాలు చేసినప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంటి యజమానిని భయభ్రాంతులకు గురి చేసి వారి దగ్గర నుండి లంచాలు వసూలు చేసి చూసి చూడనట్టు ఉన్నారు. ప్రతి భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాల్సి ఉంటే తప్పనిసరిగా సంబంధిత అధికారికి ముడుపులు చెల్లించవలసిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బిసి సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేశాక్, తవనంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, పాల్గొన్నారు.

## మధ్యంతర బడ్జెట్‌పై అవగాహన

### - జాతీయ అవార్డులు పొందిన పిఆర్ఎస్ఐ సభ్యులకు సన్మానం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పిఆర్ఎస్ఐ) తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో తిరుపతిలోని న్యూ బాలాజి కాలనీలో గల గ్రీన్ హోమ్ డెవలపర్స్ కార్యాలయంలో శుక్రవారం మధ్యంతర బడ్జెట్-2024పై అవగాహన సదస్సు జరిగింది. ఈ చాప్టర్ 12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా బడ్జెట్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్ ఆచార్య సి.వాణి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన తిరుపతికి చెందిన ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ వి.భాగ్యతేజ మాట్లాడుతూ టెక్నాలజీ అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు ఈ బడ్జెట్‌లో లక్ష కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడంలో భాగంగా కోటి కుటుంబాలకు రూఫ్ టాప్ సోలార్ యూనిట్లు సబ్సిడీపై అందించాలని నిర్ణయించినట్టు చెప్పారు. గర్భాశయ ముఖద్వార(సర్వైకల్) క్యాన్సర్ నివారణకు గాను 9 నుండి 14 సంవత్సరాలలోపు బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్లు వేసేందుకు కార్యాచరణ రూపొందించినట్టు వివరించారు. 2009 నుండి 2014వ సంవత్సరం వరకు రూ.25 వేలు, రూ.10 వేలు ఉన్న ఆదాయపు పన్ను బకాయిలను మాఫీ చేసినట్లు వెల్లడించారు. రూపాయి విలువను పెంచడంలో భాగంగా ఏడు లక్షల రూపాయలు కంటే ఎక్కువ విదేశాలకు పంపిన వారికి 20 శాతం పన్ను అధికంగా వసూలు చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా మధ్యంతర బడ్జెట్ లోని ముఖ్యమైన అంశాలను, ఉద్యోగులకు సంబంధించిన ఆదాయ పన్ను శ్లాబులను, వ్యాపారులకు సంబంధించిన జిఎస్టి నిబంధనలను వివరించారు. అనంతరం జాతీయ అవార్డులు పొందిన పిఆర్ఎస్ఐ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ రావు, కార్యదర్శి దుద్యాల చంద్రమోహన్, కోశాధికారి ఆచార్య చక్రవర్తి రాఘవన్, సహాయ కార్యదర్శి సాయికుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్‌సికె.రాజు, మధుసూదన్, మాజీ చైర్మన్లు డా. ఎన్ బి సుధాకర్ రెడ్డి, డా.స్వరాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## దేవస్థానానికి అనుబంధంగా ఉన్న 42 ఎకరాల స్థలం పరిశీలన

### - శ్రీకాలహస్తి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీ నివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చుక్కలనిడిగల్లు గ్రామంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు 42 ఎకరాలు భూమి నీ పరిశీలించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంకు చుక్కలనిడిగల్లు గ్రామంలో 42 ఎకరాల భూమిని పరిశీలించి అందులో 18 ఎకరాలల్లో ఉన్న తోట పరిశీలించి మొన్న తుఫాను కు అన్ని తైలం చెట్లు నేలకు ఒరిగిపోయిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకువచ్చి టెండర్లునూ పిలిచి ఆ చెట్లన్నీ తొలగించి భూమి శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మొత్తం 42 ఎకరాలు భూమిని అన్నిక్రాంతం కాకుండా భూమి చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుక్కలనిడిగల్లు సర్పంచ్ చుక్కల కిరణ్ మరియు దేవస్థానం సపతి కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మి షా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ ఎం రమేష్‌బాబు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



తిరుపతి జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్

## బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో దిగువపల్లె గ్రామ పంచాయతీ బోయకొండలో వెలసిన బోయకొండ గంగమ్మకు రాహుకాల అబిషేక పుజలు శుక్రవారం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి అధ్యక్షుడు నాగరాజ రెడ్డి, ఈఓ చంద్రమౌళి పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

